# క్రికెట్ పోటీలు ముగింపు కార్యక్రమం


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**మల్దకల్, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** సంక్రాంతి పండుగ సందర్భంగా మద్దెలబండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఎంపీపీ పెద్ద ఈరన్న పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ ఎంప్లాయిస్, గ్రామయూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే మద్దెలబండ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం అయినది. ఈ పోటీలకుబహుమతి దాతలు మొ దటి బహుమతి కిష్టన్న, గ్రామ పెద్దలు 15,016, రెండవ బహుమతి కొత్తింటి జయమ్మ నారాయణ మాజీ సర్పంచ్10,016/షీల్డ్ దాతలుమొదటి బహుమతి, రెండవ బహుమతి కొత్తింటి జయమ్మ నారాయణ కుమార్తె కొత్తింటి వైష్ణవి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో గ్రామపెద్దలు వీరన్న,కురువ గుల్ల నర్సింహులు, బసిరెడ్డోమ్ బాయి గోవిం దు, డోంగుల హరి నారాయణ, సురేష్‌గౌడ్, మోసన్న, చిన్న నర్సింహులు (చిన్న గురుసాబ్ ), గ్రామయూత్ తిప్పన్న,కె.గోవింద్, కె.పరమేష్, విజయ్ సింహ చారి, మహేష్ బాబు, సురేందర్ బాబు,విక్రమ్ సింహచారి, సురేందర్ గౌడ్, శ్రీ వర్ధన్, గణేష్ గౌడ్, కె.కిషోర్ కువూర్, లక్ష్మీనారాయణ, పెదబాబు, విజయ్,వెంకటేష్, మోహన్ గౌడు, అగ్గి రామాంజనేయులు,..

# గొంగల ఈశ్వర్‌ను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు



**అలంపూర్ జనవరి 15 (ఆంధ్రప్రభ):** అలంపూర్ మండల బిజెపి అధ్యక్షునిగా ఎంపికైన గొంగల ఈశ్వర్ ను జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆయనను శాలు వాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అలంపూర్ లో ఏర్పాటుచేసిన నూతన మండల కమిటీ సన్మాన కార్యక్రమ ంలో పాల్గొని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ,అలంపూర్ మండలంలో బిజెపిని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయం కొరకు నూతన మండల అధ్యక్షుడు తో పాటు నూతన కమిటీ సభ్యులు కూడా కష్టపడి పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ముందుకు దూసుకు వెళ్ళాలని ఆయా గ్రామాలలో ఉన్న బిజెపి కార్యకర్తలకు ఏ కష్టాలు వచ్చినా అన్ని విధాల నేను అండగా ఉంటానని అలాగే నూతనంగా ఎంపికైన బిజెపి మండల కమిటీ వారు కూడా ఎప్పటికప్పుడు గ్రామాలలో కార్యకర్తల సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి ముందుండాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరఫునుండి ప్రభు త్వంపై పోరాటం చేస్తామని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల కొరకు పనిచేయాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిచేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శివ చరణ్ సింగ్‌లకు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు


సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

**ఇటిక్యాల జనవరి 15 (ఆంధ్రప్రభ):** హిందు ధర్మ రాష్ట్రా ల పరిర క్షణకొరకే కన్యాకుమారి నుండి కాశి కి పాదయాత్ర చేస్తు ఎరవాలి చౌర స్తాకు చేరుకున్న శివకరణ్ సింగ్‌కు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, మండల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, నరసింహులు స్వాగతం పలికి శాలు వాతో సన్మానించారు. ఈకార్యక్ర మం లో శ్రీనివాసులు, రాజు లు ఉన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

**ఇటిక్యాల జనవరి 15 (ఆంధ్రప్ర)** ఎర్రవల్లి మండల పరిధిలోని కొండపేట గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవాలయంలో బుధ వారం స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పస్తే మెట్టె పట్టు వ...కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు సతీమణి డాక్టర్ హరిత లు అందజేశారు. స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలను అర్చకులు ప్రహల్లాదాచారి ఆధ్వర్యంలో వేద మంత్రాలతో వేద పండితులు కుంభాభిషేకం చండీ హోమం నవగ్రహ హోమాలు నిర్వహించి కళ్యాణోత్సవం ము ను ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం వేడుకల్లో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు



# చందాపూర్‌లో ముగ్గుల పోటీ


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**వనపర్తి కలెక్టరేట్, జనవరి 15 (ఆంధ్రప్రభ):**:సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వనపర్తి మండలంలోని చందాపూర్ గ్రామంలో ఆవుల చంద్రశేఖర్ వనపర్తి మండల, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తూ ఉన్నటువంటి ముగ్గుల పోటీ కార్యక్రమం అదే విధంగా నూతనంగా శ్రీకారం చుట్టిన 2019 సంవత్సరం నుండి గ్రామంలో నేటి వరకు వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి యువకులకు సన్మాన కార్యక్రమం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు , వనపర్తి జిల్లా మాజీ ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్ సన్మానం చేశారు.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో దాదాపుగా 35 మంది యువతులు పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి - బహుమతి కింద 6,000/ రెండో బహుమతి కింద 4,000/,మూడో బహుమతి కింద 3,000/నాలుగో బహుమతికింద 2,000/, ఐదో బహుమతి కింద 1,000/,మరియు కన్సోలేషన్, స్పెషల్ బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి ఇచ్చి శాలువా మెమొంటోతో ఆవుల చంద్రశేఖర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపుగా 19 మంది 2019 నుంచి నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికి శాలువాతో సన్మానించి మేమంటూ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి -ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంతో కాలం కష్టపడి అటు తల్లిదండ్రులకు ఇటు గ్రామానికి పేరు తెచ్చి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్ , రాములు , చంద్రశేఖర్ , గ్రామ ప్రధానోపాధ్యా యులు శంకరయ్య , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి , సుజిత్, కుర్మయ్య, రాజు గ్రామస్తులు ఉద్యోగం పొందిన సన్మాన గ్రహీతలు, గ్రామ యువతులు పెద్దలు, వివిధ రకాల ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొండన్న మృతి.. వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

**మక్తల్ , జనవరి 15 (ఆంధ్రప్రభ):**మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న అనారోగ్యంతో మృతి చెందారు. సుదీర్ఘకాలంగా కమ్యూనిస్టు పార్టీలో వివిధ స్థాయిలో పనిచేసిన ఆయన జిల్లా కార్యదర్శి కొనసాగుతూ అనారోగ్యానికి గురై మృతి చెందారు . కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ కార్మికుల సంక్షేమానికి నాయనా కృషి చేశారు. దీంతో బుధవారం రోజు దాసరి దొడ్డి గ్రామంలోని కొండన్న నివాసం వద్ద స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, బి కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటిసి జి. లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, రాజుల ఆశిరెడ్డి, మహిపాల్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నాయకులు సిపిఐ సిపిఎం నాయకులు కొండన్న మృతదేహం వద్ద పూలమాలల ఉంచి ఘనంగా నివాళులర్పించారు. సాయం త్రం జరిగిన అంత్యక్రియల్లో గ్రామస్తులతో పాటు వివిధ పార్టీల నాయకులు కొండన్న అంత్యక్రియల్లో పాల్గొని అశ్రునివాళ్లు అర్పించారు.


సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న మృతి

**మక్తల్ , జనవరి 15 (ఆంధ్రప్రభ):**తుది శ్వాస వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కొండన్న అని అయన మరణం వామపక్ష ఉద్యమాలకు తీవ్రని లోటనిసిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి అన్నారు.బుధవారం రోజు మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో అనారోగ్యంతో సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న భౌతిక కాయం సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కొండన్న తన జీవిత సర్వస్వం ప్రజల కోసం దార పోసి పనిచేసిన త్యాగశీలి అని కొనియాడారు.తాడిత పీడిత ప్రజల పక్షాన పోరాడారని అన్నారు.ఆయ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి ఉద్యమాల నుంచే కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలకు ఆకర్షితులై విద్యార్థి ,యువకులను చైతన్య పరచారని గుర్తు చేశారు.నేడు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి గా పనిచేస్తూ కార్మిక ప్రజాక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ ఉన్న సమయంలోనే అనారోగ్యానికి గురై మరణించడం చాలా బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపా ల్,నాయకులు బలరాం, పుంజానూర్ ఆంజనేయులు, మంజులయ్య గౌడ్, భరత్ కువూర్, మహేష్ కువూర్ గౌడ్, బాలప్ప, గోవిందరాజ్ ,మహేందర్ ఉన్నారు.


కొండన్న మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

# ప్రశాంతంగా ఉర్సు ఉత్సవాలు

**అలంపూర్ జనవరి 15 (ఆంధ్రప్రభ) :** అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంపురం గ్రామంలో ఉర్సును ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపు కున్నారని ఆలంపూర్ ఏఎస్ఐ భాషా తెలిపారు. గ్రామంలో హిందూ ముస్లిం అనే తేడా లేకుండా హిమాపురం గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసిగా గ్రామంలో ఉన్న హజరత్ గోకర్ సాహెబ్ దర్గాలో ఉర్సును ఘనంగా నిర్వహించారు. అని ఏఎస్ఐ తెలిపారు. అలంపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దర్గా నిర్వాహకులకు గ్రామ ప్రజలకు ఉర్సులో కావలసిన ఏర్పాట్లను చేయించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.


ఉర్సు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై భాషా


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512756 | మేకల శివకుమార్ | తండ్రి బాలస్వామి | 1-119, గూడెం బెక్కం, వనపర్తి, తెలంగాణ-509104 | 22-08-2024 | 1045126.87 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942512758 | మేకల శివకుమార్ | తండ్రి బాలస్వామి | 1-119, గూడెం బెక్కం, వనపర్తి, తెలంగాణ-509104 | 22-08-2024 | 174297.02 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్